بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ　　نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ　　وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 28.08.2015 (Telugu)

**మనము వినినది, చూచినది మన జీవితము చక్కబడేందుకు కారణమగుటకు శతవిధాలా కృషి చేసినప్పుడే నిజమైన లబ్ది కలుగును. మన బోధన ప్రకారము మన జీవితమును మార్చుకున్నప్పుడు, మనము వినిన దానిని ఆచరించినప్పుడే ఈ సభల ప్రయోజనము కలుగును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 28.08.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

ఇప్పుడు నాకు ప్రపంచములోని వివిధ దేశముల నుండి ఉత్తరములు, ఫ్యాక్స్‌లు వచ్చుచున్నవి. జల్స సాలానా ఇంగ్లాండ్ విజయవంతమైనందుకు శుభాకాంక్షలు తెలుపుచు మేము ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా విన్నామని లబ్ది పొందినామని కూడ వీటిలో వ్రాయుదురు. మనము వినినది, చూచినది మన జీవితము చక్కబడేందుకు కారణమగుటకు శతవిధాలా కృషి చేసినప్పుడే నిజమైన లబ్ది కలుగును. నేటి ప్రపంచ దృష్టి మనపై అధికమైనది. ఇప్పుడు ఎమ్.టి.ఏ. ద్వారా ప్రపంచము మన సభలో పాల్గొంటున్నది. అహ్మదీయులతో పాటు ఇతరులు కూడ వింటున్నారు. ఇంగ్లాండ్ సభను ప్రత్యేక దృష్టితో తిలకింతురు. ఎమ్.టి.ఏ. కొరకు మనము లక్షల పౌండ్లను ఖర్చు చేయుచున్నాము. కేవలం జమాఅత్ ప్రతి సభ్యుడు తన జీవిత ఉద్ధేశమును పొందాలని, ఏక కాలంలో సందేశము చేరాలను అతి పెద్ద ఉద్ధేశమొక్కటే ఇందుకు కారణం.

సభ విజయవంతమైనదని శుభాకాంక్షలు ఇచ్చుకొనుటకు మాత్రమే మన ఆనందము పరిమితము కాకూడదు. ఇక్కడికి వచ్చి పాల్గొనిన లేదా ఎమ్.టి.ఏ. ద్వారా వినిన వారు కూడ వినిన, చూచిన దానిని స్మరించుకోవలెను, తమ జీవిత భాగముగా మార్చుకోవలెను. ఈ ఆధునిక కాలములో మన విద్యా, ఆచరణ, విశ్వాస ప్రగతి, ఉత్తమము కొరకు ఒక ప్రాపంచిక పరిశోధనను మనకు అందించెను. టెలివిజన్, ఇంటర్నెట్, పత్రికలు, ఇతర ముద్రణలు మన కొరకు ఉపయోగపడినప్పుడు ఒక విశ్వాసి విశ్వాసము మెరుగుపడును. ఎందుకనగా నేటికి 14 వందల సం॥ల క్రితం ధర్మ ప్రచారము కొరకు సహాయపడు పరిశోధనలు ఆవిష్కరించబడునని శుభవార్త తెలుపబడెను. ఈ బవిష్యవాణి ప్రతి రోజు ఉత్తమోత్తమ రీతిలో పూర్తి అగుచుండగా మనము చూస్తున్నాము. ఏ విధముగా అల్లాహ్ తఆలా ఈ సందేశమును అందించుచున్నాడో నేను మున్ముందు తెలిపెదను. కృతజ్ఞత వలన మనకు మరిన్ని బహుమానములు, వరములు అందునందున అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు కృతజ్ఞతలు తెలుపవలెను. అల్లాహ్ తఆలా لَئِنۡ شَكَرۡتُمۡ لَاَزِيۡدَنَّكُمۡ మీరు కృతజ్ఞతలు తెలిపినచో నేను మరింత బహుకరింతును, అందింతునని తెలిపెను. ఈ కృతజ్ఞతా అంశము ఒక వైపు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపవలెనని సూచించుచు ప్రజలకు కూడ కృతజ్ఞతలు తెలుపవలెనని సూచించును. ప్రజలకు కృతజ్ఞతలు తెలుపనివాడు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపలేడని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. సభకు మంచి ఏర్పాట్లు చేయుటకు అల్లాహ్ తఆలా ఈ సేవకులను అనుగ్రహించినందున వారు ఏర్పాట్లను తీర్చి దిద్దగలిగిరి. అనేక విభాగములు గలవు. పురుషులు, స్త్రీలు, వృద్ధులు, యువకులు, బాల, బాలికలందరు సేవలు చేసిరి. సభ ఏర్పాట్లన్నిటిని తమ తమ స్థోమత ప్రకారము చక్కగా నిర్వహించుటకు కృషి చేసిరి. వివిధ విభాగాలకు చెందిన వీరిలో ఒకరు కంపెనీ డైరెక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్త, వ్యాపారస్తులు లేదా కూలీ చేసుకునేవారున్నారు. అందరు ఒకే పని చేయుదురు. సామాగ్రిని కూడబెట్టుట పని కూడ యున్నది. సభ తరువాత వర్షము ప్రారంభమైనది. చాలా కష్టముతో సామాగ్రిని కూడబెట్టుచున్నారు. అనగా ప్రతి కార్యము ముఖ్యమైనదే. మేము కూడ సభకు పని చేయుదుమని ఈ సం॥ కెనడా యువకులు తమను తాము సమర్పించినారు. చాలా కష్టపడి వారు పని చేసినారు. యు.కె. యువకుల బృందముతో

పాటు కెనడా యువకులకు కూడ మనము కృతజ్ఞతలు తెలుపవలసిన అవసరమున్నది. వారు మనకు సహాయము చేసినారు.

వీరందరు పురుషులైనను, స్త్రీలైనను అందరికి మనము కృతజ్ఞతలు తెలుపవలెను. అల్లాహ్ తఆలా వారదంరికి సత్ఫలితము నొసంగుగాక! వీరు కృతజ్ఞతలకు అర్హులు. సేవకుల తరపున సహకరించిన అతిథులందరికి నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. కొన్ని తప్ప ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు ఎలాగైనా వచ్చును.

ఇప్పుడు నేను ఈ క్రమంలోనే కృతజ్ఞతా పరంపరలో అతిథుల అభిప్రాయములను తెలుపదలచితిని. యుగాండా నుండి వచ్చిన మినిస్టర్ ఆఫ్ జండర్ మిస్టర్ విల్సన్ గారు సభలో పాల్గొనిరి. అతిథ్య, సెక్యూరిటి, క్రమ శిక్షణ ఏర్పాట్లను చూచి ఉచితముగా ఇంత గొప్ప సేవలు ఎలా చేయుచున్నారని నేను ఆశ్చర్యపడితిని. అహ్మదియ్య జమాఅత్ ఏ పద్ధతిలో పని చేయుచున్నదో చూచి అది రాబోవు కొన్ని సం॥లలోనే ప్రపంచమును జయించునట్లు కనిపించుచున్నది. ఇన్షాఅల్లాహ్. జల్సా సాలానాను నేను సంక్షిప్తముగా తెలిపినచో అహ్మదియ్య జమాఅత్ మానవత్వము, సోదరభావమునకు గొప్ప ఆదర్శమని చెప్పవచ్చును. ఫ్రెంచ్ గయానా నుండి ఒక అతిథి మర్థోల్ గారు సభలో పాల్గొనిరి. వీరు ఫ్రెంచ్ గయానా కోర్టులో న్యాయమూర్తి. దేశ బిషప్ ప్రతినిధిగా వచ్చిరి. జల్సా సాలానాలో పాల్గొనుటకు నేను ఫ్రెంచ్ గయానా నుండి బయలు దేరినప్పుడు నా కాలుకు నొప్పి యుండెను. కాని సభలో పాల్గొనగానే అల్లాహ్ తఆలా మహిమాన్వితముగా స్వస్థత కలిగించెను. సభ మొత్తంలో నొప్పి నామరూపాల్లేకుండెను. సభ శుభములు అహ్మదీయులకు కలిగినట్లే అల్లాహ్ తఆలా కృపానుసారము ఇతరలు కూడ లబ్ది పొందెదరు.

నైజేరియా నుండి ప్రఖ్యాత టెలివిజన్ ఎమ్.ఐ.టి.చైర్మన్ అల్‌హాజ్ బసారి గారు ఇట్లనిరి. జల్సా సాలానాలో పాల్గొని నేను అరఫాత్‌లో యున్నట్లు భావించుచున్నాను. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా, వారి జమాఅత్‌లో చూచిన విధేయతా దృశ్యమును నేను మరెక్కడా చూడలేదు. కోంగో కన్సాశా నుండి కౌన్స్టిట్యూషల్ న్యాయస్థాన న్యాయమూర్తి ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ తరపున నాకు పరిచయం చేయబడిన ఇస్లాం ఆచరణ ఉదాహరణనను సభలో పాల్గొని నేను చూసినాను. అహ్మదియ్య జమాఅత్ ప్రవేశపెట్టుచున్నదే నిజమైన ఇస్లాం. ఇటువంటి ఇస్లాం సందేశమే నేడు ప్రపంచానకి అవసరమున్నది. ప్రపంచ భవిష్యత్తు ఈ సందేశముతోనే ముడిపడి యున్నదని నేను భావించుచున్నాను. సీరాలియోన్ ఉపాధ్యక్షులు కూడ సభలో పాల్గొనియుండిరి. వారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ జల్సా సాలానా చాలా గొప్పది. సర్వ జాతులను ఒక్క ప్లాట్‌ఫారమ్‌పై ఏకము చేయుటకు ఏకైక సాధనము.

సీరాలియోన్ మేయర్ మకీనీ గారిట్లనిరి. మూడు రోజులు కూడ ఆధ్యాత్మికతతో నిండియుండెను. నా జీవితములో గొప్ప విప్లవము ఏర్పడుటకు కారణమైనవి. పరస్పరము ఈ విధముగా ప్రేమానురాగము చూపుచున్న ప్రజలను నేనింతకు ముందెన్నడు చూడలేదు. సీరాలియోన్ డిప్యూటి క్రీడల మంత్రి వచ్చియుండిరి. జల్సా సాలానాలో పాల్గొనుట నా జీవితములో ఒక మధురానుభూతి. నేటి వరకు నేను ఏ ధార్మిక, రాజకీయ సభలో అతిథుల పట్ల ఇంత గౌరవము చూడలేదు. బేనిన్ జాతీయ అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ ఏరిక్ హిందె గారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ సభ్యులు తమ ఖలీఫాను ఎంతో అధికముగా ప్రేమించు విషయమును నేను గమనించితిని. ఈ విషయము నాకెక్కడా కనిపించలేదు. అర్జెంటీనా నుండి ఒక అహ్మదీ వచ్చియుండిరి. వారిట్లనిరి. నేను సత్య ధర్మాన్వేషణలో పది సం॥లు గడిపినాను. తుదకు జమాఅత్‌లో చేరిన తరువాత నాకు సత్య ధర్మము లభించినది. జల్సా సాలానా ఆర్గనైజేషన్‌తో నేను చాలా ప్రభావితమైతిని. అన్నిటికంటే ఎక్కువ నన్ను ప్రభావితము చేసిన విషయము జల్సాలో యువతరం అధికంగా పాల్గొనుట. అర్జెంటీనా నుండి నేను మొట్ట మొదటి అహ్మదీ అగు అనుగ్రహము నాకు లభించడం అన్నిటికంటే సంతోషము కలిగించు విషయము.

జాపాన్ నుండి ఒక అతిథి యుశువా వామూర్ గారు పాల్గొనిరి. వారిట్లనిరి. జల్సా సాలానా ఇంగ్లాండ్ ఐక్య రాజ్య సమితి నిజమైన దృశ్యమును తలపించుచున్నది. ఇక్కడ ప్రతి రంగు, జాతి, దేశ సభ్యులు ఒక కుటుంబ సభ్యుల వలె కనిపించుచున్నారు. ఈ ఆధ్యాత్మిక దృశ్యము నన్ను చాలా ప్రభావితము చేసినది. జాపాన్ నుండి డా॥ జీవాని మోంటే కూడ పాల్గొనిరి. వీరు మెడికల్ సైన్స్‌లో పి.హెచ్.డి. చేసిరి. టోక్యో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు బుక్ ఫెయిర్‌లో వీరికి జమాఅత్ పరిచయమైనది. బుక్ ఫెయిర్‌లో మొదటి రోజు వీరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకము ఇస్లాం తత్త్వజ్ఞానము ఇవ్వబడెను. (మన మిష్నరీ నివేదిక ప్రకారము) రెండవ రోజు మా

వద్దకు వచ్చి, ఇట్లనిరి రాత్రి నేను ఇస్లాం తత్వజ్ఞానమును చదవడం మొదలు పెట్టితిని. కాని దీనిని పూర్తిగా చదవనిదే నిద్రపోవడం నాకు కష్టమైనది. ఉదయం వరకు ఈ పుస్తకమును పూర్తిగా చదివిన తరువాత ఇస్లాం సత్యమైన ధర్మము, సన్మార్గమని నాకు నమ్మకం కలిగినది. సభను చూచి వారిట్లనిరి. నేను సత్యాన్వేషణలో యుంటిని. నాకు సత్యము లభించినది. ఇస్లాం అహ్మదియ్యత్ కంటే ఉత్తమమైన మరో జీవిత విధానము లేదు. సభ తరువాతి రోజున వీరు వెంటనే నా వద్దకు వచ్చి మస్జిద్‌లో బైఅత్ చేసిరి.

స్పెయిన్ నుండి ఇద్దరు జాతీయ పార్లమెంట్ సభ్యులు వచ్చియుండిరి. జోస్ మారియా గారు ఇట్లనిరి. వీరు సభ జరిగిన మూడు రోజులు కూడ పాల్గొనిరి. ఇటువంటి క్రమశిక్షణతో కూడిన కార్యక్రమము మా ప్రభుత్వములు నిర్వహించలేవని పదే పదే అనిరి. నేనీ సభతో ఎంతో నేర్చుకొని తిరిగి పోతున్నాను.

ఇదంతా సేవకుల పని. వీరు చేస్తున్నది ఒక మౌన ప్రచారము. ఒక పార్లమెంట్ సభ్యురాలు ఇట్లనిరి. ప్రపంచములో శాంతి స్థాపన కొరకు అహ్మదియ్య జమాఅత్ నిర్విరామంగా శ్రమించుచున్నది. మీరు మా దేశము వచ్చినప్పుడు దానిని మీ దేశముగా భావించగలరని మేము మీ ఖలీఫా గారితో చెప్పదలచితిమి. ఫ్రాన్స్ అమీర్ గారిట్లనిరి. ఒక్కటే కుటుంబము నుండి 35 మంది సభ్యులు ఇక్కడి సభకు వచ్చిరి. వీరిలో 28 మంది అహ్మదియ్యత్‌లో చేరి యుండిరి. కాని తల్లిదండ్రులు, వారి సోదరి, ముగ్గురు పిల్లలు అహ్మదియ్యత్‌లో చేరలేదు. సభ రెండవ రోజు వారిట్లనిరి. ఈనాడు నేను ఐదు సార్లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పరోక్షముగా చూచితిని. ఆదివారము జరిగిన అంతర్జాతీయ బైఅత్‌లో వారు, వారి భార్య చేరినారు. అనగా బైఅత్ చేసి ఇప్పుడు జమాఅత్‌లో చేరినారు. బైఅత్ సమయమున వారి కుటుంబము మొత్తం అక్కడే యుండెను. పసి పిల్లల వలె ఎక్కిళ్లు పడేటట్లు రోధించుచుండిరి. యూనాన్ నుండి మొదటి సారి బృందము వచ్చియుండెను.

ఇవి ఒక వైపు మనలను కృతజ్ఞతా భావములో పెంచును. మరో వైపు ఎవరిలోనైనా చిన్న చిన్న బలహీనతలను యున్నచో వాటిని దూరము చేసుకొనుటకు కూడ ప్రయత్నించవలెను. స్విట్జర్ ల్యాండ్ ప్రెస్, మీడియాకు చెందిన ఒక అతిథి బ్రాన్స్‌వేల్ సలీబ్ బేలి గారు సభ చివరి రోజున వచ్చిరి. వారిట్లనిరి. నేను ప్రపంచములో వివిధ వేడుకలలో పాల్గొంటూయుంటాను. కాని ఇటువంటి వేడుకను నేనెన్నడు చూడలేదు. ఒక ముస్లిమేతర స్విస్ మైకేల్ షిరిన్ బర్గ్ పాల్గొనిరి. వారిట్లనిరి. వీరు స్విట్జర్ ల్యాండ్ దేశీయులే. ప్రజలు ఏ విధముగా తమ విశ్వసనీయతను తమ ఖలీఫాతో ప్రకటించుచున్నారో అను దృశ్యము అన్నిటికంటే ఎక్కువ ఆశ్చర్యము కలిగించినది.

బాస్రో మైక్రోషేనియా నుండి ఒక అహ్మదీ మిత్రులు మై టైకల్ వచ్చియుండిరి. అక్కడ వారు 11 సం॥ల వరకు మేయర్‌గా కూడ యుండిరి. ఇదంతా చూచిన తరువాత నేను నా కుటుంబము, కోస్రాయె (ఇది వారి నగరము) ప్రజలకు ఇస్లాం గురించి గల దురభిప్రాయాలను అంతము చేయుటకు కృషి చేయుదునను గట్టి సంకల్పముతో వెళ్లుచున్నాని అనిరి. జమైకా నుండి ఒక మహిళ జర్నలిస్టు వచ్చియుండిరి. వారు నా ఇంటర్‌వ్యూ కూడ తీసుకొనిరి. అక్కడికి చేరుకున్న తరువాత నేను వ్రాయుదును లేదా డాక్యుమెంటరీ సిద్ధము చేయుదును తద్వారా ప్రచార మార్గములు తెరుచుకొనునని వారనిరి. అహ్మదియ్య జమాఅత్ బోధనలను జమైకాలో వ్యాపింపజేయుటకు నేను శతవిధాల శ్రమింతునని వాగ్దానము చేయుచున్నానని అనిరి. వీరు క్రైస్తవురాలైనను మన ప్రచారమునకు కారకురాలగుచున్నారు. పానామా నుండి రొనాల్గో కోచో గారు వచ్చి యుండిరి. వారిట్లనిరి. నేను ఊహించలేనంత ప్రేమానురాగ, ఆప్యాయత, సోదరభావ వాతావరణమును ఇక్కడ చూచితిని. నేటి తరువాత ఎవరైనా ఇస్లాం గురించి తప్పుడు అభిప్రాయము తెలిపినచో నేను గట్టిగా నిరోధింతును.

రాష్ట్ర యూనిర్సిటి ప్రొఫెసర్ అయిన తానా శవామా ఖాజఖిస్తాన్ నుండి వచ్చిరి. వీరు న్యూయార్క్ అకాడమిలో కూడ సభ్యురాలు. 2000 సం॥లో లేడీ ఆఫ్ వరల్డ్ గా వీరు ఎంపికైరి. తమ అభిప్రాయాలను ఇట్లు వెల్లడించిరి. నేను నా 75 సం॥ల జీవితములో ప్రపంచములోని అనేక ప్రాంతములను దర్శించినాను. కాని మానవత్వమును, మానవత్వము కొరకు మాత్రమే సహకరించుటను నేను ఇక్కడ మాత్రమే చూచినాను. గోయిట మాల నుండి ఒక విద్యార్థిని వచ్చెను. వారిట్లనిరి. సభలో పాల్గొనుట నా కొరకు ఒక గొప్ప అనుభూతి. నా భవిష్యత్తు జీవితమును చక్కదిద్దుటలో ఈ సభ గొప్ప పాత్ర పోషించినది. క్రోషియా నుండి 28 మంది సభ్యుల బృందము వచ్చెను. వీరిలో క్రోషియన్ పార్లమెంట్ సభ్యులు కూడ యుండిరి. వీరిలో యున్న పాండిక్స్ గారిట్లనిరి. ఒక ముస్లిం సంస్థ సభలో పాల్గొనుట నాకిది మొదటి సారి. నా ముగింపు ఉపన్యాసము కూడ వీరు విన్నారు. ఈ ఉపదేశములను పాటించినచో

ప్రపంచము శాంతి స్వరూపమగును. చాలా ప్రభావితమైయుండిరి. సీరాలియోన్ నేష్నల్ టి.వి. ఎస్.ఎల్.బి.సి. జర్నలిస్ట్ కూడ పాల్గొనిరి. ఇట్లనిరి. మీరు సభకు నన్ను ఆహ్వానించి నాపై ఉపకారము చేసినారు. సభ జరుగుచుండగానే అహ్మదియ్య జమాఅత్‌లో చేరాలని నేను గట్టిగా నిర్ణయించుకొంటిని. వీరు అంతర్జాతీయ బైఅత్ సందర్భమున బైఅత్ చేసిరి. బ్రిటిష్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌లో గ్రూప్ కెప్టెన్‌గా యున్న పాల్ సింగర్ డేవిస్ ఇట్లనిరి. నేనిప్పటి వరకు వందలాది వేడుకలను చూచితిని. కాని ఇటువంటి ప్రణాళికబద్ధమైన వేడుకను నేను ఎన్నడు చూడలేదని ఖరాఖండిగా చెప్పదలచితినని అనిరి. ఆయురికోస్ట్ నుండి ఇద్దరు పార్లమెంట్ సభ్యులు పాల్గొనిరి. వారిట్లనిరి. వీరిలో ఒకరు కవాకో కవాకో వా్రా గారిట్లనిరి. నా జీవితములో ఇవి అత్యంత విలువైన క్షణములు. నేను అనేక సం॥ల నుండి అహ్మదీని. కాని ఇటువంటి ఆధ్యాత్మిక వాతావరణమును నేను మొదటి సారి చూచితిని. నేనింతకు ముందు అహ్మదీ అయినను వార్షిక సభలో పాల్గొనడంతో నా విశ్వాసము చాలా దృఢమైనది.

ఆఫ్రికా దేశములలో జాతీయ టి.వి.లలో జల్స సాలానా ప్రత్యక్ష ప్రసారమైనది. ఈ దేశములలో ఘానా, నైజేరియా, సీరాలియోన్, యుగండా, కోంగోకన్సాషా యున్నవి. హదీఖతుల్ మహ్ది నుండి ప్రత్యక్ష ప్రసారమైనది. ఘానాకు చెందిన ఒక మిత్రులు నానా వసీకుతో గారు ఫోన్ చేసి ఇట్లనిరి. నేను ధార్మికంగా క్రైస్తవుడను. కాని మీ సభ ప్రత్యక్ష్య ప్రసారములను చూచి చాలా ప్రభావితమైనాను. కన్నీరును ఆపలేకపోతిని. ఇప్పుడు ఇస్లాం ప్రాతినిధ్యములో అందరికంటే ముందు అహ్మదియ్య జమాఅత్ యున్నది. నేను మీ జమాఅత్ ముబల్లిఘ్‌గా మారి అహ్మదియ్య జమాఅత్ సందేశము అందివ్వాలని నా దుఆ. టమాలె ఘానా నుండి ఒక స్త్రీ హమా అదాతో గారిట్లనిరి. నేను ఘానా టి.వి. ద్వారా అహ్మదియ్య జమాఅత్ సభ చూచితిని. ఈ సభను చూచి నేను చాలా ప్రభావితమైతిని. నేను ఇంతకు ముందు ముస్లింగా యున్నాను. కానిప్పుడు జల్స సాలానా ప్రసారాలను చూచి అహ్మదీ ముస్లిం కాదలచితిని. సీరాలియోన్‌లో అల్లాహ్ తఆలా కృపానుసారము సీరాలియోన్ నేష్నల్ టి.వి. ఎల్.బి.సి.ఎస్ ద్వారా జల్స సాలానా 36 గం॥ల ప్రసారాలను చూచినాను.

బోర్కినా ఫాసులో 4 రేడియో స్టేషన్లు గలవు. వీటి ద్వారా వార్షిక సభ 3 రోజుల కార్యక్రమములు పూర్తిగా ప్రసారమైనవి. దీనిని వినే సంఖ్య కూడ చాలా అధికముగా గలదు. సీరాలియోన్‌లో కూడ కార్యక్రమములు ప్రసారమైనవి. ఈ సారి మిలియన్ల కొద్ది ప్రజల వరకు జల్స సాలానా ద్వారా జమాఅత్ సందేశమందినది. ప్రెస్, మీడియా కూడ చాలా మంచిగా పని చేసినది. ఎమ్.టి.ఏ. కూడ గొప్పగా పని చేసినది. ప్రత్యేకముగా ఆఫ్రికా ఇంచార్జిగా నియమించబడిన వ్యక్తి కూడ చాలా శ్రమించినారు. అల్లాహ్ తఆలా వారికి కూడ గొప్ప ప్రతిఫలము నొసంగుగాక!

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సభ ద్వారా జమాఅత్ పరిచయము చాలా విస్తృతముగా పెరిగినది. నేను చెప్పినట్లు ఇందులో పని చేసేవారు చాలా మంది యున్నారు. ఎమ్.టి.ఏ. వారు కూడ, ప్రెస్ విభాగములో కూడ పని చేసే ఇంగ్లాండ్ యువకులున్నారు. తమ పాత్ర మంచిగా నిర్వహించుచున్నారు. అల్లాహ్ తఆలా వారి సామర్థ్యములను పెంచి, ప్రకాశింప జేయుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ సయ్యిద ఫరీదా భర్త గౌ॥ మిర్జా రఫీఖ్ అహ్మద్ గారు మూడు రోజుల క్రితం మృతి చెందిరని తెలుపుచు వారి కుటుంబ పరిస్థితులు, సద్గుణములు, సేవలను ప్రస్తావించిరి. వీరు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కోడలు. అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించుగాక! వారి పిల్లలకు అల్లాహ్ తఆలా రక్షణగా యుండుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,
.....................................................................
.....................................................................
.....................................................................